# The Word Became Flesh
# వాక్యమే శరీరధారి ఆయెను

## A Look at the Incarnation of Our Savior, Jesus the Christ
## మన రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క మానవ అవతారంపై ఒక పరిశీలన

రెవ పీటర్ ఈవెన్సన్ Peter Evensen | January 2018

### దేవుడు మరియు మనిషి: ఒక వ్యక్తి, రెండు స్వభావాలు (God and Man: One Person, Two Natures)

యేసు నిజమైన దేవుడని బైబిలు మనకు చూపిస్తుంది:

**1 యోహాను 5:20** మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్య వంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు

**తీతు 2:13** అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు

**రోమా 9:5** పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తువీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరముస్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్

యేసు నిజమైన మానవుడని బైబిలు మనకు చూపిస్తుంది:

**యోహాను 1:14** ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణు డుగా మనమధ్య నివసించెను

**1తిమో 2:5** దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు

**హెబ్రీ 2:14** కాబట్టి ఆ పిల్లలు రక్తమాంస ములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును 17 కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్నివిషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను

యేసు తనను తాను "మనుష్యకుమారుని" అని పిలిచినప్పుడేల్లా తాను నిజమైన మానవుడని ప్రకటించాడు.

యేసు మనలాంటి మానవ స్వభావం కలిగి ఉన్నాడు ఒక్క మన పాపముతప్ప:

**హెబ్రీ 2:17** కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్య ములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, <u>అన్నివిషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు</u> కావలసివచ్చెను.

**యెషయా 53:9** అతడు అన్యాయమేమియు చేయలేదు అతని నోట ఏ కపటమును లేదు

**2 కొరి 5:21** ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను

**1పేతురు 2:22** ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు

**హెబ్రీ 7:26** <u>పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపు లలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును</u>. ఆకాశ మండలముకంటె మిక్కిలి హెచ్చయినవాడునైన యిట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు

మానవులకు అవసరమైన నిజమైన ఆహారం, పానీయం, విశ్రాంతి, నిద్ర మొదలైనటువంటి అన్ని సార్వత్రిక మానవ బలహీనతలను యేసు స్వయంగా తీసుకున్నాడు. దీనిని మనము సువార్తలలో చూడగలం.

అయితే మానవులకు సామాన్యమైన సమస్యలుగా ఉన్న శారీరక వ్యాధులు, బలహీనమైన శరీర భాగాలు మొదలైనటువంటివి అన్ని యేసు అనుభవించినట్లు మనకు ఆధారం లేదు. మనలను పాపము నుండి కాపాడటానికి యేసు ఈ ప్రత్యేక విషయాలను ఆయన తీసుకోలేదు.

పైన చెప్పిన వాక్యాలు యేసు యొక్క రెండు స్వభావాలు కలిగి ఉన్నట్లు మనకు తెలియ జేయుచున్నవి: దైవ స్వభావం మరియు మానవ స్వభావం. ఈ రెండు స్వభావాలు ఒక వ్యక్తిగా బేత్లెహేములో జన్మించిన యేసులో ఐక్యమయ్యాయి.

## అవతారం The Incarnation

దేవునిగా ఉన్న వాక్యమే శరీరదారి మన మధ్య నివసించెను. యేసు భూలోక అవతారంలో, దైవ స్వభావం చురుకుగా ఉన్నది మరియు మానవ స్వభావం నిష్క్రియగా ఉంది. దేవుడు మనుష్యుడయ్యాడు, కానీ మానవుడు దేవుడు కాలేదు:

**కొలస్సి 2:9** ఏలయనగా దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించు చున్నది

**1తిమో 3:16** నిరా క్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది;ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను...

రోమా 1:3 మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసు క్రీస్తునుండియు, కృపాసమాధానములు మీకు కలుగు గాక,

**గల 4:4** అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను;ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తాపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునాకు లోబడినవాడాయెను.

యేసు యొక్క దైవ స్వభావం మారదు. వాక్యం దేవునిగా మారినప్పుడు ఆయన యొక్క దైవిక స్వభావంలో ఏ మార్పు చెందలేదు. దైవిక స్వభావం యొక్క వ్యక్తిత్వమే మానవ స్వభావంలో కొనసాగింది మరియు నివసించింది.

ఆయనలో ఉన్న రెండు స్వభావాల యొక్క మూలం భిన్నంగా ఉంటుంది. యేసు యొక్క దైవ స్వభావం నిత్యత్వం నుండి ఉన్నది అనగా అద్వితీయ కుమారునిగా యేసు జగదుత్పత్తి ముందే తండ్రితో బాటుగా నిత్యత్వంలో ఉన్నటువంటివాడు. (యోహాను 1:14, 18; 3:16). అయితే, కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుని సంకల్పం చొప్పున యేసు యొక్క మానవ స్వభావం ప్రారంభమైనది. (గలతీ 4:4). ఇది ఒక అద్భుతమైన చర్య ద్వారా కన్య మరియ యొక్క గర్భంలో ప్రారంభమైనది. (లూకా 1:35, మత్తయి 1:20).

యేసు శరీరంలో యేసు యొక్క దైవిక స్వభావం నివసించినదని మరియు యేసు యొక్క దైవ స్వభావం యేసు మానవ స్వభావంనకు వెలుపల లేదని కొలస్సి 2:9 మనకు చెప్పుచున్నది.

మానవులను విమోచించే పనిని సాధించేందుకు క్రీస్తు యేసు శిలువ అవమానం సమయంలో ఉన్నపుడు, ఆయన మానవ స్వభావం ఆ పరిస్థితులకు స్థలం మరియు సమయాలకు పరిమితమై ఉన్నది. యేసుయొక్క విజయోత్సవ సమయంలో, అతని మానవ స్వభావం అనేది సమయం మరియు స్థలాల యొక్క మానవ సంబంధాల పరిమితి నుండి ఎత్తివేయబడింది మరియు ఇకపై దేనికి అది పరిమితం కాదు:

**మత్తయి 28:18** అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది

**మత్తయి 28:20** నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను

## లక్షణాల భాగస్వామ్యం The Sharing of Attributes

యేసు యొక్క వ్యక్తిత్వంలో, దైవ స్వభావం మరియు మానవ స్వభావం ఐక్య పరచబడినవి. ఈ ఐక్యత కారణంగా, యేసులో, దైవ స్వభావం మరియు మానవ స్వభావం తమ లక్షణాలను పరస్పరం పంచుకున్నవని పరిశుద్ధ గ్రంథం చూపిస్తుంది.

ఈ క్రింది వాక్య భాగాలలో యేసు యొక్క దైవిక మరియు మానవ వ్యక్తిత్వ లక్షణాలను కలిగి ఉన్నట్లు మనం చూడగలం:

**రోమా 9:5** పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్

**1పేతురు 3:18** ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు**19** ఆత్మవిషయములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను.

**హెబ్రీ 13:8** యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటేరీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును

ఈ క్రింది వాక్య భాగాలలో, ఆయన దైవ స్వభావానికి మానవ లక్షణాలు జత జేయబడినవి:

**అపో 3:15** మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను; అందుకు మేము సాక్షులము

**1కొరి 2:8** అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు; అది వారికి తెలిసి యుండినయెడల మహిమాస్వరూపియగు ప్రభువును సిలువ వేయక పోయియుందురు.

**రోమా 8:32** తన సొంతకుమారుని అనుగ్ర హించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మన కెందుకు అనుగ్రహింపడు?

**గల 2:20** నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీర మందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను.

**అపో 20:28** దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

ఈ క్రింది వాక్య భాగాలలో, ఆయన మానవ స్వభావానికి దైవిక లక్షణాలు ఇవ్వబడ్డాయి:

**యోహా 6:62** ఆలాగైతే మనుష్యకుమారుడు మునుపున్న చోటునకు ఎక్కుట మీరు చూచినయెడల ఏమందురు?

**యోహా 8:58** యేసు అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను

**1కొరి 15:47** మొదటి మను ష్యుడు భూసంబంధియై మంటినుండి పుట్టిన వాడు, రెండవ మనుష్యుడు పరలోకమునుండి వచ్చినవాడు.

## ఘనత యొక్క భాగస్వామ్యం The Sharing of Majesty

యేసులో, దైవ స్వభావం మరియు మానవ స్వభావం రెండు కూడా ఒకే మహత్వాన్ని భాగస్వామ్యంగా కలిగి ఉన్నవని పరిశుద్ధ గ్రంథం మనకు చూపిస్తుంది. అనగా దైవిక అధికారం, శక్తి మరియు గౌరవం మానవ స్వభావంకి ఇవ్వబడ్డాయి, ఎందుకంటే దైవ స్వభావం ఇప్పటికే ఈ విషయాలను కలిగి ఉంది.

యేసు సర్వశక్తిని కలిగి ఉన్నాడని మనము చూస్తాము:

**యోహా 5:19** కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును **21** తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రదికించునో ఆలాగే కుమారుడును తనకిష్టము వచ్చినవారిని బ్రదికించును

**మత్తయి 28:18** అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది

యేసు సర్వం చూడగల శక్తిని కలిగి ఉన్నాడని మనము చూస్తాము:

**మత్తయి 9:2** యేసు వారి విశ్వాసముచూచి

**లూకా 5:22** యేసు వారి ఆలోచన లెరిగి

**యోహాను 2:24** అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొన లేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగిన వాడు **25** గనుక ఎవడును మనుష్యునిగూర్చి ఆయనకు సాక్ష్యమియ్య నక్కరలేదు

యేసు సమరయ స్త్రీ యొక్క వ్యక్తిగత జీవితాన్ని తెలుసు.(**యోహాను 4:16-19**)

యేసు ప్రతిచోటా ఉన్నాడని మనము చూస్తున్నాము:

**మత్తయి 18:20** ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను.

**మత్తయి 28:20** ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను

**ఎఫెస్సీ 1:23** ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపు చున్న వాని సంపూర్ణతయై యున్నది

**ఎఫెస్సీ 4:10** దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునై యున్నాడు

ఈ రెండు స్వభావాలు యేసు యొక్క వ్యక్తిత్వంలో ఏకమయ్యాయి, కాబట్టి క్రీస్తు యొక్క మానవ స్వభావం దైవ స్వభావంతో ఏకమై (వాక్యం) ప్రతిచోటా ప్రదర్శించబడినది. మనం దీనిని తరచు ఆయన సేవా పరిచర్యలో చూడక పోయినా కొన్ని ఉదాహరణలను మనం చూడగలం.

**మత్తయి 14:25** రాత్రి నాలుగవ జామున ఆయన సము ద్రముమీద నడుచుచు వారియొద్దకు వచ్చెను

**లూకా 4:30** అయితే ఆయన వారి మధ్యనుండి దాటి తన మార్గమున వెళ్లిపోయెను

**యోహాను 8:59** కాబట్టి వారు ఆయనమీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి గాని యేసు దాగి దేవాలయములో నుండి బయటికి వెళ్లిపోయెను

**యోహాను 3:13** మరియు పరలోకమునుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకము నకు ఎక్కిపోయిన వాడెవడును లేడు

ఆయన దేవుని కుడిపార్శ్వమునకు ఎత్తబడినప్పుడు యేసు యొక్క ఉనికిలో ఉన్న అన్ని మానవ పరిమితులు అదృశ్యమయ్యాయి. యేసు తన ఆరోహణ సమయంలో మనలను వదిలి లేదు. ఆయన ఆరోహణ సమయంలో, వాస్తవానికి జరిగినదేమంటే యేసు తన శిష్యుల (మన) కంటి దృష్టి పరిమితి నుండి అదృశ్యమయ్యాడు. ఆయన అక్కడే ఉన్నా శిష్యులు (మనం) చూడలేని పరిస్థితి. (అపోస్తలుల కార్యములు 1: 9). యేసు వాగ్దానం చేసినట్లుగా మనతో ఇంకా ఉన్నాడు.

యేసు రెండవ రాకడ నిజంగా శారీరపరమైన రాకడ కాదు, కాని ప్రస్తుతం దాగి ఉన్న ఆయన నిజమైన మహిమతో కూడిన ఉనికిని తిరిగి చూడటం:

**తీతు 2:13** అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు

**2తెస్స 2:8** అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటియూపిరిచేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశముచేత నాశనము చేయును.

యేసుకు దైవిక ఘనత ఉందని బైబిలు మనకు చూపిస్తుంది:

**యోహాను 5:22-23** తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని **23** తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచ వలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు; కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు.

**ఫిలిప్పీ 2:9-11** అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని **10** భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును **11** ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామ మునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను

ఈ దైవిక లక్షణాలను యేసుకు ఇవ్వబడుతున్నట్లు బైబిలు మాట్లాడినప్పుడు, దాని అర్థమేమంటే యేసు యొక్క మానవ స్వభావానికి ఈ దైవ లక్షణాలను ఇవ్వబడుతున్నట్లుగా మనం గమనించాలి. యేసు యొక్క దైవ స్వభావం ఇప్పటికే ఈ లక్షణాలు కలిగి ఉంది. యేసు యొక్క దైవిక స్వభావం ఇప్పటికే సర్వ శక్తివంతమైనది, సమస్తం తెలుసుకొనునది, ప్రతిచోటా ఉనికిలో ఉండునది, మరియు దైవిక ఘనతను కలిగి ఉంది. అయితే, యేసు యొక్క మానవ స్వభావం ఈ విషయాలను కలిగిలేదు, కాని యేసు మరియ గర్భంలో ఉన్నపుడు మానవ స్వభావంతో దైవ స్వభావం కలిసినప్పుడు ఈ లక్షణాలన్నిటిని మానవ స్వభావం స్వీకరించింది.

యేసు యొక్క మానవ స్వభావంనకు ఈ దైవిక గుణాలకు ఇవ్వబడుటను గూర్చి పౌలు యేసును "దేవుని రూపంలో"

ఉన్నట్లు తన పత్రికలో పిలుస్తాడు:

**ఫిలిప్పీ 2:5-8** క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.

ఇక్కడ పౌలు యేసు యొక్క మానవ అవతారం గురించి మాట్లాడటం లేదు. అవతారం ముందు ఉన్న “వాక్యం” గురించి కూడా పౌలు మాట్లాడటం లేదు. ఆదియందు ఉన్న వాక్యం దేవుని రూపం కంటే ఎక్కువ అనగా వాక్యమే దేవునిగా ఉంది. ఫిలిప్పీయులకు 2: 5-8 వ్రాయబడినట్లుగా వాక్యం శరీరధారిగా మారిన స్థితిని గురించి మాట్లాడుతూ ఉన్నది. వాక్యం శరీర రూపం దాల్చిన తరువాత యేసు అను పేరు ఆయనకు ఇవ్వబడినది. యేసు అను మనిషి దేవుని రూపంలో ఉన్నాడు. మనుష్యకుమారుడు దైవిక శక్తులు కలిగి ఉన్నాడు. ఈ దైవిక శక్తులయొక్క ఒక దృక్కోణం యేసు రూపాంతరంలో మనం చూడగలం. యేసు శరీరపరంగా దేవుని రూపంలో ఉన్నప్పటికీ, ఆయన ఎల్లప్పుడూ తన దైవిక శక్తులను ఉపయోగించలేదు. బదులుగా యేసు ఒక సేవకుని రూపాన్ని తీసుకున్నాడు మరియు మన పాపాల కోసం సిలువపై చనిపోయే స్థితి వరకు తనను తానే తగ్గించుకున్నాడు.

## విమోచన కార్యంలో భాగస్వామ్యం The Sharing of the Work of Redemption

యేసుక్రీస్తులో, దైవ స్వభావం మరియు మానవ స్వభావం రెండుకూడా విమోచన పనిని పంచుకుంటాయని బైబిలు మనకు చూపుతుంది:

**1 కొరి 15:3-4** నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, 4 లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను.

**గల 1:4** మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములోనుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను.

**1 యోహా 3:8** అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.

**ఆది.కా 3:15** మరియు నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను.

**లూకా 19:10** నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

**1తిమో 2:5** దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు.

**లూకా 2:11** దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.

ఈ క్రింది వాక్య భాగాలలో, రక్షణ కార్యం అనేది యేసును దేవుని కుమారుడిగా మరియు మనుష్యకుమారునిగా వర్ణిస్తుంది. ఈ రక్షణ కార్యంలో పాలుపొందుకొనే రెండు స్వభావాలు కూడా ముఖ్యమైనవి. పాపులమైన మనము రక్షకుని యొక్క తీవ్రమైన శ్రమ మరియు మరణం ద్వారా మాత్రమే రక్షింపబడగలం. కానీ భగవంతుడు తనకు తానుగా శ్రమలోనై మరణించడం అనేది సాధ్యంకాదు. అదే విధంగా, కేవలం మానవుడు సర్వలోక పాప విముక్తి కొరకు సరిపోయిన పరిపూర్ణ బలిని అర్పించలేడు. పాపము మరియు మరణము నుండి మనలను కాపాడడానికి యేసు యొక్క వ్యక్తిత్వంలో చేరిన మానవ స్వభావం మరియు దైవిక స్వభావం రెండూ అవసరం.

## **సారాంశం Summary**

యేసు యొక్క మానవ అవతారం గొప్పమర్మం అని పౌలు తిమోతికి వ్రాశాడు (1 తిమోతి 3:16). ఇది మనకు పూర్తిగా అర్థం అయ్యే విషయం కాదు; మనము కేవలం దీనిని విశ్వాసము ద్వారా మాత్రమే నమ్ముతాము. యేసు గురించి దేవుని వాక్యము ఏమైతే చెబుతుందో దానిని మాత్రమే మనము విశ్వసిస్తాము.

వాక్యమైయున్న దేవుడు యేసుగా శరీర రూపం ధరించాడని బైబిల్లోని అనేక వాక్యాలను క్లుప్తంగా పరిశీలించాం. ఈ వచనాలన్నీ యేసు దేవుడు మరియు మానవుడని మనకు చూపుతాయి.

దైవిక స్వభావం మరియు మానవ స్వభావం ఒక వ్యక్తిగా యేసులో కలిసినందున మనము వారిని నిజంగా వేరు చేయలేము అనే విషయాన్ని ప్రాముఖ్యంగా మనం గుర్తుంచుకోవాలి. యేసులో ఉన్న దైవిక స్వభావం మరియు మానవ స్వభావాలు స్వతంత్రంగా పనిచేస్తాయని చెప్పడం సరికాదు. మనం పైన చూసినట్లుగా, బైబిలు యేసు యొక్క రెండు స్వభావాలను వేరుచేయదు. బదులుగా యేసు తన యొక్క వ్యక్తిత్వంలో దైవిక మరియు మానవ లక్షణాలను కలిగి ఉన్నాడని బైబిలు వివరిస్తుంది. దైవమానవునిగా ఆయన దైవిక ఘనతను కలిగి ఉన్నారు, మరియు ఆ దైవమానవునిగా మాత్రమే యేసు మన రక్షణను పరిపూర్ణంగా సాధించారు.

తండ్రి దేవుడు యేసుక్రీస్తులో పరిపూర్ణుడైన రక్షకునిగా, ప్రత్యామ్నాయాన్నిచ్చాడు. మన విముక్తిని నెరవేర్చడానికి దైవిక మరియు మానవ స్వభావాలు రెండూ కూడా అవసరమైనవి మరియు కలవవలసినవి. ఒకే వ్యక్తిత్వంగల దేవునిగా మరియు మనిషిగా యేసు, లోక పాపమును పాపములను మోసికొని పోయిన దేవుని పరిపూర్ణ గొర్రె పిల్ల. మనం జీవించలేని పరిపూర్ణమైన, పాపరహిత జీవితాన్ని గడిపాడు. మన పాపాలకు వేల చెల్లించి, వాటిని తీసివేయుటకు మన స్థానంలో మరణించాడు. మన కొరకు మరణాన్ని ఓడించి విజయవీరుడై ఆయన మృతులలోని నుండి పునరుత్థానుడిగా తిరిగి లేచాడు. యేసు మన దేవునిగా ఉండి, ఆయన జీవితం మరియు మరణం ద్వారా మన పాపాలకు మరియు సర్వలోకంలోని పాపాలకు వెల చెల్లించి అనంతమైన మేలు మనకు చేకూర్చాడు.

యేసు మన యొక్క మానవ స్వభావాన్ని పంచుకున్నందున, ఆయన ఇప్పుడు మనపై మనస్ఫూర్తిగా సానుభూతి ప్రదర్శించుటకు మనకు సరిపోయిన దయగల ప్రధాన యాజకుడుగా ఉన్నాడు, ఆయన మాత్రమే మనకు సహాయం చేయగలవాడు. (హెబ్రీయులకు 2: 17-18, 4:15) మరియు యుగసమాప్తి వరకు సదాకాలము మనతో కూడ ఉండువాడు. ఆయనకు మాత్రమే మహిమ ఘనత ప్రభావం చెల్లును గాక ఆమెన్! (మత్తయి 28:20)

గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు
కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము
(హెబ్రీయులు 4:16)

IMMANUEL BIBLE COLLEGE
NIDUBROLU
GOD WITH US